ప్రజాజ్యోతి
ఖమ్మం
మంగళవారం 26-3-2024 పేజీలు : 6




## ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థిగా
# తాండ్ర వినోద రావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజాజ్యోతి**

వినోద్ రావు తాండ్ర ప్రజాసేవకు, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. రాముడి సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడిన వంశం వారిది. వీరి స్వగ్రామం కొత్తగూడెం - భద్రాద్రి జిల్లా ముల్కలపల్లి మండలం తిమ్మంపేట. 1930లలో వినోద్ రావు తాత గారు సుదర్శన్ రావు భద్రాచలం రాములవారి ఆలయానికి ట్రస్టీ గా ఉండేవారు. ఆ హోదాలో ముత్యాల తలంబ్రాలు సమర్పించే వారు. వారు ఆ రోజుల్లోనే మున్షీ వరకు చదివారు. వినోద్ రావు తండ్రి కృష్ణారావు వకీల్ రావు గా పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా జిల్లాలో పేరు పొందారు. వీరి పెదనాన్న టీ వీ నరసింహా రావు జడ్జి గా పనిచేశారు. వినోద్ రావు ఇంటర్ వరకూ పాల్వంచలో చదువుకున్నారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేట్. అమెరికా లో మంచి ఉద్యోగం చేసినా, స్థిరపడడానికి మంచి అవకాశం ఉన్నా మాతృ భూమి మీద ప్రేమతో, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తిరిగివచ్చారు. వినోద్ రావు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్ గా పలు స్వచ్ఛంద సంస్థ లలో ఉన్నత బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు.

**మిగతా 2లో...**

## కమలాపురం
## అంకమ్మ తిరునాళ్ల
# ప్రారంభం



3

## రాష్ట్ర ప్రజలకు
# హోలీ శుభాకాంక్షలు
**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



3

# అంబరాన్నంటిన హోలీ సంబరాలు



**ఖమ్మం,మార్చి 25:** జిల్లా కేంద్రంలో సోమవారం హోలీ వేడుకలను ప్రజలు ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. చిన్నా,పెద్ద, యువతీ,యువకులు, అధికారులు,ఉద్యోగులుఅనే తేడాలేకుండా అందరూ హోలీ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు రంగులు చల్లుకొని పండుగ శుభకాంక్షలు తెలుపుకున్నారు.పట్టణంలోని ఆయా వీధుల్లో బ్యాండు మేళాలతో నృత్యాలు చేసుకుంటూ హోలీపండుగను ఘనంగా జరుపుకున్నారు. యువకులు పట్టణంలోని ఆయాకాలనీలు తిరుగుతూ రంగులు పోసుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆయామండలాల్లో కూడా హోలీవేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

- చిన్నా పెద్ద తేడా లేకుండా సంబరాలు
- ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేసిన యువత

# ఖమ్మం బిజెపి ఎంపీ అభ్యర్థిగా తాండ్ర వినోద రావు



**ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజాజ్యోతి**
వినోద్ రావు తాండ్ర ప్రజాసేవకు, ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు అంకితమైన కుటుంబం నుంచి వచ్చారు. రాముడి సేవకు, హిందూ ధర్మ పరిరక్షణకు కట్టుబడిన వంశం వారిది. వీరి స్వగ్రామం కొత్తగూడెం - భద్రాద్రి జిల్లా ములకలపల్లి మండలం తిమ్మంపేట. 1930లలో వినోద్ రావు తాత గారు సుదర్శన్ రావు భద్రాచలం రాములవారి ఆలయానికి ట్రస్టీ గా ఉండేవారు. ఆ హోదాలో ముత్యాల తలంబ్రాలు సమర్పించే వారు. వారు ఆ రోజుల్లోనే మున్షీ వరకు చదివారు. వినోద్ రావు తండ్రి కృష్ణారావు వకీల్ రావు గా పాల్వంచ ప్రాంతంలోనే కాకుండా జిల్లాలో పేరు పొందారు. వీరి పెదనాన్న టీ వీ నరసింహా రావు జడ్జి గా పనిచేశారు. వినోద్ రావు ఇంటర్ వరకూ పాల్వంచలో చదువుకున్నారు. డబుల్ పోస్ట్ గ్రాడ్యుయేట్. అమెరికా లో మంచి ఉద్యోగం చేసినా, స్థిరపడడానికి మంచి అవకాశం ఉన్నా మాతృ భూమి మీద ప్రేమతో, ఇక్కడి ప్రజలకు సేవ చేయాలన్న సంకల్పంతో తిరిగివచ్చారు. వినోద్ రావు గత దశాబ్దానికి పైగా సోషల్ వర్కర్ గా పలు స్వచ్ఛంద సంస్థ లలో ఉన్నత బాధ్యతలు సమర్థంగా నిర్వహించి పేదలకు సేవ చేశారు. ఆయన రియల్ ఎస్టేట్ రంగంలో ఉంటూనే 2015 నుంచి 2021 వరకూ ఏకలవ్య ఫౌండేషన్ తరపున విద్య, ఆరోగ్యం, ఉపాధి, వ్యవసాయం వంటి రంగాల్లో సేవలందించారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో అనేక గ్రామాల్లో వారి నాయకత్వంలోని ఫౌండేషన్ అద్భుతమైన సేవ చేసింది. ముఖ్యంగా ఆదిలాబాద్ జిల్లా లో గిరిజనుల అభ్యున్నతి కోసం చేసిన కృషి పలువురి ప్రసంశలు అందుకుంది. ప్రత్యేక విద్యా కార్యక్రమం ద్వారా రెండు రాష్ట్రాల్లో 24 జిల్లాల్లో బడుగు, బలహీన, నిరుపేద కుటుంబాలకు సేవ చేస్తున్నారు. డాక్టర్ రామానాయుడు ఏకలవ్య ఫౌండేషన్ కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ గా 2017 నుంచి జనవరి 2024 ఆయన అందించిన అద్భుత సేవలు ప్రశంసలు అందుకున్నాయి. ముప్పేట దాడికి గురవుతున్న హిందూ సమాజ సేవకు వీరు నడుం బిగించారు. నరేంద్ర మోడీ నాయకత్వంలో భారత్ అభివృద్ధి పథంలో దూసుకు పోవడంతో స్ఫూర్తి పొంది, ఈ మహా క్రతువులో తన వంతు పాత్ర పోషించేందుకు, ప్రత్యక్ష రాజకీయాల ద్వారా ప్రజా సేవ కొనసాగించేందుకు ఉత్సుకతతో ఉన్నారు.

# బిజేపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం

### యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ సురేష్ నాయక్



**తిరుమలాయపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి :** బిజేపి పాలనలో నిరుద్యోగులకు అన్యాయం జరిగిందని మండల యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోత్ సురేష్ నాయక్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాల భర్తీ చేస్తామనీ చేయలేదనీ, పేద ప్రజలపై , రైతులపై, మహిళలపై నిరంతరంగా దేశంలో దాడులు జరుగుతున్న బిజేపి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదనీ, బిజేపి పాలనలో మతపరమైన దాడులు జరుగుతున్న స్పందించడం లేదనీ, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజా పాలనలో నిరుపేద సామాన్య ప్రజలకు ఉచిత విద్యుత్ బిల్లు, గ్యాస్ సిలిండర్ల పై సబ్సిడీ అందిస్తున్నామనీ, మహిళలకు నిరంతరంగా ఉచిత బస్ టికెట్ సౌకర్యాలు కల్పిస్తున్నమని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అభ్యర్థిత్వం కోసం ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త శ్రమించాలని కోరారు.

# ప్రతిష్టాత్మక జే.ఎన్.యు ఎన్నికల్లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ విజయం మతోన్మాద, ఫాసిస్టు బిజెపికి చెంప దెబ్బ.

### పిడియస్ యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.మస్తాన్



**తిరుమలాయపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి :** దేశ రాజధాని న్యూఢిల్లీలో ఉన్న ప్రతిష్టాత్మక యూనివర్సిటీ జవహర్ లాల్ నెహ్రూ యూనివర్సిటీ లో యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ విద్యార్థి సంఘం విజయం సాధించడం పట్ల ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడి యస్ యు ఖమ్మం జిల్లా కమిటీ హర్షాన్ని వ్యక్తం చేస్తుంది. మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు అవలంబిస్తున్న బిజెపికి, దానికి వత్తాసు పలుకుతున్న ఏబీవీపీ కి చంపపెట్టు. నకిలీ దేశభక్తి జాతీయత పేరుతో పచ్చి కార్పొరేట్ విధానాలను 10 సంవత్సరాల పాలనా కాలంలో బిజెపి పార్టీ అవలంబించింది. కార్పొరేట్ కంపెనీలకు 25 లక్షల కోట్ల రూపాయల రుణమాఫీ చేసి, పేద ప్రజలపై పన్నుల భారాన్ని మోపింది. నిత్యవసర సరుకుల ధరలను పెంచింది. దేశ ప్రజల జీవన ప్రమాణాలు తగ్గుతుంటే రామాలయం నిర్మాణం, భారీ విగ్రహాలను నెలకొల్పి ప్రజల మధ్య మతోన్మాదాన్ని, భావోద్వేగాలను రెచ్చగొట్టి వీరి విధానాలపై ఐక్యం కాకుండా కుట్రలు చేసింది. అంబానీ, ఆదాని కార్పొరేట్ కంపెనీలకు దేశ సహజ సంపదను కారు చౌకగా అప్పగించి వారితో ఎలక్టోరల్ బాండ్ల పేరుతోని వేల కోట్ల రూపాయలను అప్పనంగా దండుకుంది. పంటకు మద్దతు ధర అడిగితే రైతులను కాల్చి చంపింది. నూతన జాతీయ విద్యా విధానం 2020 తో పేద విద్యార్థులకు విద్యను అందకుండా చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం ఏబీవీపీ కుట్ర చేసి బీజేపీ మతోన్మాద, ఫాసిస్టు, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న జే.ఎన్.యు విద్యార్థి నాయకులను అనేకమందిని అక్రమ కేసులు మోపి జైలుకు పంపింది. అనేకసార్లు ప్రగతిశీల, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకుల పై భౌతిక దాడులు చేసింది. అయినా ఎక్కడా వెనుతిరగకుండా విద్యార్థులు పోరాడారు. ఆర్ఎస్ఎస్, మతోన్మాద బీజేపీ పన్నిన కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పికొట్టారు. దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నాయకులను అరెస్టు చేయడం, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో గెలవడానికి రాజ్యాంగబద్ద సంస్థలైన ఐటీ, ఈడీ, ఎన్ఐఏ లను ప్రయోగించడం, ప్రతిపక్ష పార్టీల బ్యాంకు ఎకౌంట్ లను నిలిపివేయడం ద్వారా తన ఫాసిస్టు చర్యలను వేగవంతం చేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి జే.ఎన్.యు విద్యార్థులు తమ ప్రతిష్టాత్మకమైన తీర్పు ద్వారా బిజెపికి చంపపెట్టు పెట్టారు. గెలిచిన యునైటెడ్ లెఫ్ట్ ప్యానెల్ కు అభినందనలు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా ఇదే స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు బిజెపి పార్టీని ఓడించాలని వారు పిలుపునిచ్చారు.

## సీతంపేట శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి కల్యాణం సందర్భంగా కబడ్డీ పోటీలు



**చింతకాని. మార్చి 25 (ప్రజాజ్యోతి)** సీతంపేట శ్రీ గజగిరి లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణం సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి మూడు మండల స్థాయి కబడ్డీ పోటీలను సెమీఫైనల్సు ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అంబటి వెంకటేశ్వర్లు గారు ఖమ్మం మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మడుపల్లి భాస్కర్ గౌడ్ గారు సీతంపేట గ్రామ శాఖ అధ్యక్షుడు కొత్తపల్లి బసవయ్య గారు దేవస్థాన కమిటీ చైర్మన్ నారగాని శ్రీనివాసరావు గారు దేవస్థాన కమిటీ మెంబర్ బూర వీరబాబు గారు ముత్తిని వెంకటేశ్వర్లు గారు ఎంపీటీసీ నారపోగు యాకోబు గారు మాజీ సర్పంచ్ నారపోగు కొండలరావు గారు పర్చగాని సతీష్ గారు అళ్ళ రవీందర్ గారు నారపోగు కోటయ్య గారు పాండురంగా చారి గారు మేడ వెంకట్రావుగారు కంచర్ల సైదులుగారు టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పోలూరు ప్రభాకర్ రావు గారు భయ్యాన సుభాష్ గారు ఆవులు బాబు గారు తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో పెద్దపులి కలకలం

### చివరకు హైనా(నక్క)గా గుర్తించిన ఫారెస్ట్ అధికారులు

**చింతకాని. మార్చి 25 (ప్రజాజ్యోతి)** చింతకాని మండల పరిధిలోని వందనం గ్రామంలో మొక్కజొన్న పొలానికి నీళ్లు కడుతుండగా వింతగా కనిపించిన జంతువుని చూసి పెద్దపులి అని భయపడిన స్థానిక రైతు షేక్ గాలి సాహెబ్... వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులు, చింతకాని పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతు చెప్పిన ఆనవాళ్ళ ప్రకారం.. ఆ జీవి హైనా జాతికి చెందిన నక్కగా గుర్తించిన ఫారెస్ట్ సెక్షన్ అధికారి వేణుమాధవ్..

## ఘనంగా హోలీ సంబరాలు

**తిరుమలాయపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి :**



తిరుమలాయపాలెం మండలంలో సోమవారం హోలీ వేడుక సంబరాలు అంబరాన్నంటాయి ప్రహ్లాదుడు అగ్నిలో ఆహుతి కాకుండా తప్పించబడి హోలీ అనే రాక్షసి అగ్నిలో ఆహుతైన సందర్భంగా చెడుపై మంచి విజయం సాధించినందుకు ప్రతీకగా హోలీ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది ఈ సందర్భంగా మండలంలోని తిరుమలాయపాలెం, బచ్చోడు, సుబ్లేడు, బీరోలు, జల్లేపల్లి, పాతర్లపాడు, సోలిపురం, కాకరవాయి, కొక్కిరేణి, జూపెడ హస్నాబాద్, గ్రామాలలోని పిల్లలు, పెద్దలు, యువతీ, యువకులు, మహిళలు కులమతాలకు అతీతంగా రంగేలిని ఘనంగా జరుపుకున్నారు తదుపరి ఆటపాటలతో సందడి చేశారు హోలీ సంబరాలు ఆహ్లాదకరంగా ముగిశాయి.

## హోళీ పండుగ జరుపుకున్న జిల్లా కలెక్టర్,పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి ఖమ్మం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సోమవారం హోలీ పండుగ సంబరాలు జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ లు ఆటాపాటలతో ఒకరిపై ఒకరు రంగులు చల్లుకున్నారు. హోలీ పండుగను జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని వారు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ విశిష్టతను ప్రతి ఒక్కరూ తెలుసుకొని, సాంప్రదాయబద్ధంగా, రసాయన రహిత రంగులతో జరుపుకోవాలన్నారు. ప్రతి ఒక్కరి జీవితం ఇంద్రధనుస్సులో ఉండే సప్తవర్ణ శోభితం కావాలని వారు తెలిపారు.

## ఘనంగా హెూలీ వేడుకలు

**ముదిగొండ మార్చి 25(ప్రజాజ్యోతి)**



మండలంలోని వివిధ గ్రామాల్లో హెూలీ పండుగను పురస్కరిం చుకొని ప్రజలు, యువతి,యువకులు, చిన్నారులు మహిళలు హెూలీ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆనంద ఉత్సవాల మధ్య యువకులు చిన్నారులు మహిళలు రంగుల చల్లుకొని సంతోషాన్ని వెల్లబుచ్చారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ముదిగొండ మార్చి 25(ప్రజాజ్యోతి)**



మండలపరిధిలో పెద్దమండవ మున్నేరు నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న 4 ట్రాక్టర్లను సోమ వారం సువర్ణాపురం వద్ద ఎస్సై గజ్జల నరేష్ ఆధ్వర్యంలో పోలీసులు దాడి చేసి పట్టుకొని సిజ్ చేసి పోలీస్ స్టేషన్కు తరలించారు.ఇసుక ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై జి నరేష్ తెలిపారు. అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠినచర్యలు తీసుకుంటామని ఎస్సై నరేష్ హెచ్చరించారు.

## కమలాపురం అంకమ్మ తిరునాళ్ల ప్రారంభం



**ముదిగొండ మార్చి 25(ప్రజాజ్యోతి)**

మండలంలోని కమలాపురంలో అంకమ్మ,మహాలక్ష్మి మద్దిరావమ్మ దేవాలయంలో సోమవారం అంకమ్మ తిరునాళ్ల ప్రారంభమైంది. అంకమ్మ జాతర ఐదు రోజులపాటు కొనసాగుతుంది.ఈజాతరలో మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు,భక్తులుతోపాటు, నేలకొండపల్లి,చింతకాని మండలాల వాసులు అధికసంఖ్యలో హాజరవుతారు.ఈసందర్భంగా సంస్కృతిక కార్యక్రమాలు దేవాలయ నిర్వాహకులు ఏర్పాటు చేశారు.ఈనెల 30న జాతర ముగియనున్నది.

## ఘనంగా రజనీకాంత్ జన్మదిన వేడుకలు



**కల్లూరు మార్చి 25(ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామ పంచాయతీ మాజీ కో ఆప్షన్ సభ్యులు,మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ప్రధాన అనుచరులు,కాటేపల్లి రజనీ కాంత్ జన్మదిన వేడుకలను ఆయన నివాస గృహం లో ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య చరవాని ద్వారా ఆయనకు ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మండల బి ఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, రజనీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు రజనీ అభిమానులు,స్నేహితులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం మండల కమిటీ సభ్యులు గామాసు జోగయ్య సతీమణి అనారోగ్యంతో మృతి



**ఎర్రుపాలెం, మార్చి 25, ప్రజాజ్యోతి:**

మండల పరిధిలోని నరసింహాపురం గ్రామానికి చెందిన వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు కామ్రేడ్ గామాసు జోగయ్య సతీమణి నారాయణమ్మ (36) రెండు రోజులగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. రెండు రోజులుగా జ్వరంతో బాధపడుతుండగా మెరుగైన వైద్యం కోసం ఆదివారం ఖమ్మం ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. వైద్యం అందిస్తుండగా సోమవారం మృతి చెందారు. జోగయ్యకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతి చెందిన విషయం తెలియగానే సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య పార్టీ నాయకులతో కలిసి మృత దేహంపై సిపిఎం పార్టీ జెండాను కప్పి ఘననివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు సీలం నరసింహారావు, మధిర టౌన్ కమిటీ సభ్యులు పడకండి మురళి, బుచ్చిరెడ్డిపాలెం మాజీ గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎర్రమల శ్రీనివాసరెడ్డి, మండల కమిటీ సభ్యులు గొల్లపూడి కోటేశ్వరావు, నల్లమోతు హనుమంతరావు, జార్జి టెన్సన్, షేక్ లాల, ఆంగోత్ వెంకటేశ్వర్లు, రామిశెట్టి సురేష్, బేతి శ్రీనివాసరావు, గౌర్రాజు రాములు, కూడలి నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ, కాలేశ్వర రావు, సుబ్బారెడ్డి, కోల రాములు, కిషోర్, ప్రతాపరెడ్డి, అనుమోలు కోటేశ్వరరావు, నాగులవంచ వెంకట్రామయ్య, సగ్గుర్తి సంజీవరావు, షేక్ నాగుల మీరా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఖమ్మం మార్చి 25 ప్రజాజ్యోతి :**

రాష్ట్ర ప్రజలకు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు హెూలి శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే హెూలి పండుగను రాష్ట్ర ప్రజలు సోమవారం కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని అన్నారు ప్రేమ, ఆప్యాయత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిన ఈ రంగుల పండుగ అందరి జీవితాల్లో ఆనందాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు. హెూలి పండుగ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలన్న సందేశాన్ని ఇస్తుందన్నారు. ఈ రంగుల వసంతోత్సవం ప్రజల్లో కొత్త ఉత్తేజాన్ని నింపాలని, సంతోషం, ఔన్నత్యం, ఉల్లాసం, ఆనందాల పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త ఉత్సాహాన్ని, కొత్త శక్తిని శాంతి సౌఖ్యాలు నింపాలన్నారు. పిల్లా పెద్దా తేడా లేకుండా సింగిడి రంగుల నడుమ ఖేలీ కేరింతలతో సాగే హెూలీ, మానవ జీవితమే ఒక వేడుక అనే భావనను, ప్రకృతితో మమేకమై జీవించాలనే తత్వాన్ని మనకు అందిస్తుందన్నారు. బేధభావాలను వీడి పరస్పర ప్రేమాభిమానాలను చాటుకుంటూ ప్రజలందరూ మోదుగుపూల వంటి సహజసిద్ధమైన రంగులతో హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోవాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల హామీల అమలుతో సకల జనుల జీవితాల్లో నిత్య వసంతాన్ని నింపిందన్నారు. ప్రజలందరి జీవితాల్లో నూతనోత్తేజం వెల్లివిరిసేదాకా తమ కృషి కొనసాగుతూనే వుంటుందని తెలిపారు.

## జర్నలిజాన్ని కించపరిస్తే సహించేది లేదు...తస్మాత్ జాగ్రత్త

### టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కమిటీ

**ఖమ్మం ప్రతినిధి మార్చి 25 ప్రజా జ్యోతి.**

శాసన, కార్యనిర్వాహక, న్యాయశాఖల తదుపరి ఫోర్త్ ఎస్టేట్ గా భావించేది జర్నలిజం రంగం. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యల్ని ప్రభుత్వ పాలసీని తెలియపరిచేదే ఫోర్త్ ఎస్టేట్ రంగం గా భావిస్తుంటాం.కానీ తాజా పరిణామాలు చూస్తుంటే విలేకరి వృత్తిని కించపరిచే విధంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వ్యవహరిస్తుంది. ప్రజాస్వామ్యంలోఇది తగునా ఎక్కడైనా అన్యాయం జరిగిన చోట ప్రజలకు సమస్య వస్తే అక్కడ అత్యాశకు, డబ్బులకు ఆశపడకుండా నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురితం చేస్తారు ప్రచురణ అవుతుంది. అయినంత మాత్రాన ఫోర్త్ ఎస్టేట్ రంగాన్ని కించపరచటం ఎందుకనేది వాళ్ళ విజ్ఞతకే వదిలేయాలి.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విలేకరులకు కనీస వేతనం ఇవ్వడం లేదు. వృత్తిపై ఆధారపడుతూ లక్షలాదిమంది దేశ వ్యాప్తంగా ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వ ఉద్యోగాలు రాక వృత్తినే ఆధారం చేసుకొని బతుకులు వెళ్లదీస్తున్న దుస్థితి ప్రస్తుతం నెలకొంది.డాక్టర్ల లాగా లగ్జరీ లైఫ్ రిపోర్టర్లకు లేదు. పేషెంట్లకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామనే మాటున పేషెంట్లను ఆర్థికంగా దోచుకుంటూ కొందరు డాక్టర్లు రష్యన్ డిగ్రీల పేరుతో అనవసర మందులను అంటగడుతూ బహుళ అంతస్తుల బిల్డింగులు కడుతూ దోపిడీకి పాల్పడే మీరు గొంగట్లోనే తింటూ వెంట్రుకలు వేరుకునే చందంగా... దొంగే దొంగ దొంగ అన్న విధంగా ఉంది. కనీసం సొంత గూడు లేని విలేకరుల పరిస్థితి సమాజానికి తెలియదా.... అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తే డాక్టర్ల పరిస్థితి సమాజానికి తెలియకుండా ఉంటుందా... వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు చేసి నోటీసులు ఇచ్చిన సందర్భంగానే విలేకరులు వార్త రాశారా... సొంతంగా కావాలనే ఇంటెన్షన్ తోనే మీపై బురద చల్లడానికి వార్త రాశారా ....అర్థం చేసుకునే స్థాయి మీకు ఉందనే అనుకుంటున్నాం... అయినా ఇంకా తవ్వితే మీ కుంభకోణాలు ఎన్నో బయటకు వస్తాయన్న విషయం మీకు తెలుసు మాకు తెలుసు...ఆర్ఎంపీలకు కమిషన్లు ఇవ్వడం,రోగులకు ఫీజుల పేరుతో, ఓపి పేరుతో ఫీజులను బాధడం,చిన్న అనారోగ్య సమస్య తలెత్తినా పరీక్షల పేరుతో వేలాది రూపాయలు బాదడం ఎంతవరకు సమంజసమో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆలోచించాలి? కొందరు విలేకరులు నిర్భయంగా, నిష్పక్షపాతంగా వార్తలు వెలుగులోకి తీసుకురావడం తప్పా? అంతేకానీ అందరిపై ముద్ర వేసే విధంగా వృత్తినే కించపరుస్తూ వివిధ గ్రూపులలో ఏదో ఒక ప్రెస్ నోట్ లాగా మేటర్ పెట్టి వేయటం, అసభ్య పదజాలాన్ని ఉపయోగించడం ఎంతవరకు సమంజసం . మనది ప్రజాస్వామ్య దేశం ఒకవేళ మీరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తరపున ఖండన ఇవ్వాలనుకుంటే మీకు లెటర్ హెడ్ ఉంటుంది, కార్యవర్గము ఉంటుంది, లెటర్ హెడ్ మీద మీ వైఖరి ఏమిటో తెలుపుతూ అందరూ సంతకాలు చేసి ప్రెస్ కు రిలీజ్ చేస్తే దానికి ఓ విలువ ఉంటుంది. మీ వివరణ కూడా ప్రచురిస్తాం. ప్రజాస్వామ్య వస్థలో ఫోర్త్ ఎస్టేట్ కి ఎంతో ప్రాముఖ్యత ఉంది. అంతేకానీ వృత్తినే కించపరిస్తే సహించేది లేదు. జర్నలిస్ట్ యూనియన్లు ఐక్యంగా ఉద్యమించాల్సిన ఆవశ్యకత ఉంటుంది. తస్మాత్ జాగ్రత్త